
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 17-03-2026 సంపుటి : 1 సంచిక : 185 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

# పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగుజాతి గుర్తుంచుకోవాలి




- అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు కఠోర దీక్ష చేశారని.. ఆత్మార్పణతో రాష్ట్రాన్ని సాధించి పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.
- రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు వద్ద 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
- భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తొలి అడుగు వేసిన వ్యక్తి: పవన్ కల్యాణ్
- స్వార్థంలేని పోరాటం చేసిన వ్యక్తి: నారా లోకేశ్

"పొట్టి శ్రీరాములు ఎన్నో సామాజిక ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఆయన పనిచేశారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించాం. దీని నిర్మాణానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రాజధానిలో అమరజీవి విగ్రహం నిర్మాణం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగుజాతి గుర్తుపెట్టుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.గత పాలకులు 3 రాజధానుల పేరిట అసలు రాజధానే లేకుండా చేశారని చంద్రబాబు విమర్శించారు. "రాజధాని ప్రాంతాన్ని శ్మశానం, ఎడారి అంటూ ఎన్నో రకాలుగా అసత్యాలు ప్రచారం చేశారు. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేయాలని ఆలోచించా. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి 33 వేల ఎకరాలు ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసం జరిగింది.. బ్రాండ్ నష్టపోయింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు చేశాం. సమస్యలు వచ్చినప్పుడు బాధపడితే నష్టపోతాం.. సరైన నిర్ణయం తీసుకుని ముందుకెళ్తే అనుకున్నది సాధిస్తాం. కష్టకాలంలో సమష్టిగా పనిచేయగలిగితేనే మెరుగైన ఫలితాలు వస్తాయి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం "అని చంద్రబాబు అన్నారు.పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటైందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన త్యాగానికి గుర్తుగా జల్‌జీవన్ మిషన్ పనులకు 'అమరజీవి జలధార' పేరు పెట్టినట్లు గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.స్వార్థం లేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ' నా దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే.. రోడ్డుపైనే చేస్తానని అమరజీవి ప్రకటించారు' అని అన్నారు.

# మోగిన నగారా

4 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో పోలింగ్ తేదీలను ప్రకటించిన ఈసీ

- మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- 30న గెజిట్ నోటిఫికేషన్ విడుదల




దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్కుమార్, కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# ఘనంగా మహిళల హాకీ వరల్డ్ పోటీలు



తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ్న 8న ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు రాష్టంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన ఘనత హైదరాబాద్‌కు ఉందని, భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు కూడా వేదికగా మార్చాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్‌లోని ప్రతి క్రీడలో పతకాలు దక్కేలా తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు.


## పుట్టా మహేశ పై చర్యలకు చంద్రబాబు సిద్ధం



- డ్రగ్స్ కేసు ఆరోపణలపై పార్టీ అధిష్టానం సీరియస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్కు ఆదేశం
- వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాస్ కు చంద్రబాబు సూచన

డ్రగ్స్ కేసులో తన పేరు వినిపించిన నేపథ్యంలో పుట్టా మహేశ్పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్గా తీసుకున్నారు.


## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



ప్రముఖ రచయిత, 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' అంటూ తెలంగాణ ఆత్మను పలకరించిన అక్షర యోధుడు నందిని సిధారెడ్డిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రాసిన అనిమేష కవితా సంపుటికి ఈ పురస్కారం లభించింది.

# పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్


విడుదల చేసిన నిధులు రూ.1508 కోట్లు
ఏపీ వినతికి స్పందించిన కేంద్రం



ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం,సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, కేంద్రంతో సమన్వయం పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పురోగతిపై సమీకలు తరచుగా నిర్వహించారు.

# బాధ్యతాయుత నాయకత్వానికి సిద్ధం

- విమర్శలను ఫీడ్ బ్యాక్ గా స్వీకరిస్తానన్న మంత్రి
- పిల్లలకు నాణ్యమైన
- ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఆశయాలకు మంత్రి నారా లోకేష్



రాజకీయాల్లో వచ్చే విమర్శలను ఫీడ్బ్యాక్గా స్వీకరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వం అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి సరైన పరిష్కారాలు చూపడం అని ఆయన అన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

పొన్నలూరు : ప్రజలకి చేరువ

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు, సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.?ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి. సుజాత గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. 58 రోజుల పాటు సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టి, ఆంధ్ర రాష్ట్ర సిద్ధికై ఆత్మబలిదానం చేసిన ఆయన చరిత్రలో అమరజీవిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

?గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకున్న శ్రీరాములు గారు, సబర్మతి ఆశ్రమంలో అందరి మన్ననలు పొందడమే కాకుండా కులపతి గాంధీజీ




ఆదరాభిమానాలను చూరగొన్నారని వివరించారు. నెల్లూరు జిల్లాలో చరఖా వ్యాప్తికి కృషి చేయడంతో పాటు, కులమతాల పట్టింపులు లేకుండా సామాజిక సమరసత కోసం ఆయన పరితపించారని గుర్తు చేశారు. "శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చు" అని గాంధీజీ అన్న మాటలే ఆయన పట్టుదలకు నిదర్శనమని సుజాత ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్, ఏఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ విభాగం అధికారులు, డిప్యూటీ ఎంపీడీఓ (రా+రూబై) వెంకటరావు, వివిధ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్, టైపిస్టు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొని అమరజీవికి అంజలి ఘటించారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్....



కందుకూరు : ప్రజలకి చేరువ

పట్టణంలో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముస్లిముల పవిత్ర, పుణ్యాల రంజాన్ మాసం సందర్భంగా పేదవారు పండుగ సుఖ,సంతోషాలతో జరుపుకోవాలని దాతల నుండి సేకరించిన విరాళాల ద్వారా 50 మంది నిరుపేదలకి బియ్యంతో పాటు 18 రకాల నిత్యవసర సరుకుల రంజాన్ తోఫా కిట్ల మొదటి విడత పంపిణీ కార్యక్రమం ప్రముఖ ప్రసూతి మరియు గర్భకోశ వైద్యనిపుణులు డాక్టర్ ఎ.అదిలాబాను ఇక్బాల్, డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా మానవతాదృక్పథంతో ఒంగోలు,కందుకూరు, ఉలవపాడు, సింగరాయకొండ పట్టణా లల్లో కులమతాలకతీతంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అయిన పేదవారికి విద్య, వైద్యం, ఆర్థికపరంగా ఎంతోమందికి ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్న ఐఎస్సి ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఫౌండేషన్ వారిని అభినందిస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ తనని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, అన్సర్, షమ్ షుద్దీన్ పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం : ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి






## కనిగిరిలో అమరజీవి 125వ జయంతి వేడుకలు - ఘనంగా నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు

కనిగిరి : ప్రజలకి చేరువ

తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిప్రదాత అని కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.?సోమవారం పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:"తెలుగు మాట్లాడే వారందరికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలని 58 రోజుల పాటు కఠిన దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ఆయన చేసిన త్యాగం వల్లే ఈరోజు మనం ప్రత్యేక రాష్ట్రంలో ఆత్మగౌరవంతో బతుకుతున్నాం. అహింసా మార్గంలో ఆయన సాగించిన పోరాటం స్వాతంత్రోద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుంది. నేటి తరం యువత ఆయన ఆశయాలను అలవర్చుకుని సమాజ సేవలో ముందుండాలి" అని పిలుపునిచ్చారు.?కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కట్టుబడి ఉన్నామని, మహనీయుల ఆశయ సాధనలో భాగంగానే ప్రజాసేవలో ముందుకు సాగుతున్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




పెద్ద చెర్లోపల్లి : ప్రజలకి చేరువ

కనిగిరి శాసనసభ్యులుడ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు పిసి పల్లి మండలంలోని స్వగ్రామమైన పడమటపల్లిలో రాష్ట్ర సాధన కోసం 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసిన అమరజీవిపొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ 125 జయంతి ఉజ్జోత్సములుసందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించినఉచిత మెగా వైద్య శిబిరం పుస్తక ఆవిష్కరణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య గారు సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి గారు మండల క్లస్టర్ పులి ప్రతాపరెడ్డి ప్రధాన కార్యదర్శి మూలే సత్తిరెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షు లు కంచర్ల వెంగయ్య కొండప నాయు డు పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం అధ్యక్షులు పేరకం నాగాంజనేయులు పిల్లి కృష్ణారెడ్డి గురవారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు ప్రారంభం

- 45 రోజులపాటు మండలంలోని గ్రామాల్లో టీకాల కార్యక్రమం
- దర్శిగుంటపేటలో కార్యక్రమాన్ని పర్యవేక్షించిన పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ



మండలంలోని దర్శిగుంటపేట గ్రామంలో సోమవారం గేదెలు, ఆవులలో గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ చర్యల్లో భాగంగా టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దర్శిగుంటపేట పశువైద్యాధికారి డాక్టర్ మునీర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గేదెలు, ఆవులకు వ్యాక్సిన్ వేస్తూ పాడి రైతులకు, పశు పోషకులకు పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న పశు వైద్య సహాయకులను ఐదు బృందాలుగా విభజించి టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 16, 2026 నుండి ఏప్రిల్ 29, 2026 వరకు సుమారు 45 రోజులపాటు ప్రతి గ్రామంలో నాలుగు నెలల దూడల నుండి ఆవులు, గేదెలకు టీకాలు వేయనున్నట్లు చెప్పారు. పశువులను వ్యాధుల నుండి రక్షించుకోవడం ద్వారా పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. గ్రామాల్లో పశు వైద్య సహాయకులు అందుబాటులో ఉంటారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు భువనగిరి శివన్నారాయణ, విజయ్, హనుమంతు, పశు పోషకులు, రైతులు పాల్గొన్నారు

# ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

- ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ



మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కోవిలంపాడు మరియు శీలంవారిపల్లి గ్రామాలలో పర్యటించి వసూళ్ల ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. కోవిలంపాడు గ్రామంలో సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి ద్వారా ఇంటి పన్ను వసూలు చేసి నమోదు చేసి రసీదును అందజేశారు. ఇంటి పన్ను వసూలు నమోదైన వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడి ఇంటి పన్ను గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య మాట్లాడుతూ కోవిలంపాడు గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వసూళు ఆశించిన స్థాయిలో లేవని, పన్ను వసూళ్లను వేగవంతం చేసి లక్ష్యాలను చేరుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పన్ను చెల్లింపులను ప్రోత్సహించాలని సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి పాల్గొన్నారు

# వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు ముత్తుముల

గిద్దలూరు : ప్రజలకు చేరువ

గిద్దలూరు పట్టణంలోని శాసనసభ్యులు కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల వ్యవసాయ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క గ్రామంలో రైతన్నమీకోసం వారోత్సవాలు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించి ప్రతి ఒక్క రైతు ఇంటి వద్దకి వెళ్లి రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రారాజును చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ( అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ) 5 కార్య చరణ విధానాలను తెలియజేయాలని, ఞూూ×మీా రైతు యాప్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని, సాగుకు సాంకేతికతను జోడించుట మొదలైన ఆధునిక పద్ధతుల గురించి రైతులకు వివరించాలని, రానున్న రోజుల్లో ఉద్యాన శాఖ పంటలకు అధిక డిమాండ్ ఉన్నందువలన ఉద్యాన హబ్ లోకి మన నియోజకవర్గాన్ని తీసుకురావడం వలన అధిక రాయితీలు పొందవచ్చునని గ్రామస్థాయిలో రైతులకు తెలియజేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచనలు అందించారు.



# నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.2,50, 980/- లు

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆదివారం ఆదాయం 2లక్షల 50 వేల 980 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.46,630/-లు, లడ్డు ప్రసాదం అమ్మకం వలన రూ.30,290/- లు, స్వామి వారి విరాళం ద్వారా రూ.2,150/- లు, శ్రీపాద కానుకల ద్వారా రూ. 6,000/- లు, స్వామివారి పంచామృత అభిషేకమునకు రూ.27,580/- లు, స్వామివారి మహా ప్రాకారమునకు రూ. 25,000/- లు, మహానదానమునకు విరాళముల ద్వారా జమ రూ.1,13,330/- లు వచ్చినట్లు తెలిపారు స్వామివారి మహా ప్రాకారమునకు విరాళముగా దగ్గుపాటి పెద్ద నారాయణ రమణమ్మ దంపతుల కుమారులు రామ్ నారాయణ, నారాయణస్వామి, నరేష్ 25 వేల రూపాయలు అందజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు

# సి ఎస్ పురం లో ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

**- ఎంఈఓ రాజాల కొండారెడ్డి**

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

మండల కేంద్రంలోని చంద్రశేఖరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు రత్నం జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రాల్లో సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో మొత్తం 246 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు, అలాగే రత్నం జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో 106 మంది విద్యార్థులకు గాను 104 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.మొత్తం రెండు కేంద్రాల్లో కలిపి 352 మంది విద్యార్థులకు గాను 350 మంది పరీక్షలకు హాజరై పరీక్షలు రాసినట్లు తెలిపారు పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా జరిగాయని అన్నారు

# రైతన్న మీకోసం వారోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల**





**కొమరోలు : ప్రజలకు చేరువ**

కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీ హసనాపురం గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" వారోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, రైతులకు అవసరమైన సాయం అందించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎటువంటి పంటలు పండించాలి, భూమి ఏ విధంగా సాగుచేయాలి అని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బోనేనీ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి , డైరెక్టర్ బీజం రవీంద్ర రెడ్డి, జ్యోతి రెడ్డి, ప్రసాద్, శ్రీను, వెంకటేశ్వర్లు , తిరుపతయ్యా, చెన్నకేశవులు , చంద్రుడు, చెన్నకేశవులు , షేక్షావలి, వెంకటరత్నం, వెంకటస్వామి , వేణుగోపాల్, అనిల్,స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళపై సామూహిక హత్యాచారం.. నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

తూర్పుగోదావరి జిల్లా కడియంలో 2024లో మహిళపై జరిగిన సామూహిక హత్యాచారం కేసులో రాజమహేంద్రవరం జిల్లా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మహిళ నర్సరీలో పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. నిందితులు అత్యాచారం చేసి చంపేశారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడేశారు. ఈ కేసుపై పలు దశల్లో విచారణ చేపట్టిన న్యాయస్థానం నిందితులు నలుగురికీ యావజ్జీవ కారాగార శిక్ష ఖరారు చేసింది.

# దివ్యాంగుల సంక్షేమం కోసం సమగ్రశిక్ష ప్రత్యేక కార్యక్రమాలు







**- రాష్ట్ర అదనపు సంచాలకులు రవీంద్రనాథ్ రెడ్డి**

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

దివ్యాంగుల కోసం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర అదనపు సంచాలకులు కె రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆటిజం సమస్య ఉన్న పిల్లల కోసం 125 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ప్రకాశం జిల్లాలో మున్సిపల్ ప్రాంతాల్లో 9 ఆటిజం కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఆటిజం వ్యాధి పిల్లల కోసం ప్రత్యేక గదులు మరుగుదొడ్లు నిర్మించి సదుపాయాలు కల్పిస్తామన్నారు ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.22.75 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు ఆటిజం రుగ్మతతో బాధపడుతున్న వారికి చాలా ఖరీదైన చికిత్స అవసరమని, కానీ ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు ఒంగోలు, దరిశి, చీమకుర్తి, గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగొండపాలెం లలో ఆటిజం కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని, త్వరలో పూర్తవుతాయన్నారు దివ్యాంగుల భవిత కేంద్రాలను బలోపేతం చేస్తున్నామన్నారు వారికోసం ప్రత్యేక బోధన అభ్యాసన సామాగ్రిని కూడా అందుబాటులో ఉంచామని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని నూరు శాతం నమోదు నూరు శాతం నిలకడ లక్ష్యంగా ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామన్నారు ప్రతి విద్యార్థి పై తరగతికి ప్రమోట్ చేయబడి చదువు కొనసాగించేలా చూడాలన్నారు. బాలికల విద్య కోసం సమగ్రశిక్ష ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు కేజీబీవీ భవనాల పరిశీలన మండల కేంద్రంలోని సి ఎస్ పురం కేజీబీవీలో నిర్మిస్తున్న ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ల్యాబోరేటరీ గదుల నిర్మాణాలను పరిశీలించారు సుమారు రూ.80 లక్షలు ఖర్చు చేస్తూ సైన్సు ల్యాబోరేటరీ గదులు నిర్మిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఒకేషనల్ విద్య అమలును తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు సంచాలకులు కె రవీంద్రనాథ్ రెడ్డి వెంట జిసిడివో కె. హేమలత, మండల విద్యాశాఖాధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, ఏఈ ప్రకాష్ ఉన్నారు

# అథ్లెటిక్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ గా కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు








**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

పశ్చిమగోదావరి జిల్లా వెంకట రామన్నగూడెం లో గల డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలలో సియస్ పురం కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.మూడవ సంవత్సరం చదువుతున్న యం. విష్ణు పరుగు పందేం లో 400,200,100,మీటర్స్ లో మొదటి బహుమతి అలాగే లాంగ్ జంప్, హైజంప్ లో మూడవ బహుమతి సాధించి ఓవారల్ ఛాంపియన్ గా నిలిచాడు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం చదువుతున్న చరణ్ తేజ, 400పరుగుపందేం లో మొదటి బహుమతి, 200,100మీటర్స్ లో ద్వితీయ బహుమతి సాధించారు. నాలుగోవ సంవత్సరం చదువుతున్న పవన్ హైజంప్ లో ద్వితీయ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా విజేతలకు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్. కె.ధనుంజయ రావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన విద్యార్థుల కు విద్యాసంస్థల వ్యవస్థాపకులు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు,కళాశాల చైర్మన్ కె వి. ప్రకాశ్ రావు, సెక్రటరీ ఉకరెస్పాండంట్ కదిరి పార్ధసారధి, కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు, తదితరులు అభినందనలు తెలియజేసారు.

# ముత్యాల వర్తకుల విహారయాత్ర ఐక్యతకు నిదర్శనం

**- ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల సందర్శనతో ఉత్సాహంగా గడిపిన ముత్యాల అసోసియేషన్ సభ్యులు**




**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

ముత్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యాల వర్తకులు నిర్వహించిన విహారయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ముత్యాల వర్తకులు ఈ యాత్రలో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముత్యాల అసోసియేషన్ చైర్మన్ కదిరి ప్రకాశరావు, పలువురు సభ్యులు మాట్లాడుతూ వర్తకుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడమే ఈ తరహా విహారయాత్రల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సంవత్సరం ముత్యాల అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుల కోసం ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలకు విహారయాత్రలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని అన్నారు వ్యాపార పనుల్లో నిత్యం బిజీగా ఉండే వర్తకులు కొంత సమయం సేదతీరే అవకాశం కల్పించడమే కాకుండా పరస్పర స్నేహబంధాలు మరింత బలపడేలా ఈ యాత్రలు దోహదపడుతున్నాయని వివరించారు.ఈ సందర్భంగా పలు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించిన వర్తకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతల ఆశీస్సులు పొందారు. యాత్రలో పాల్గొన్న సభ్యులు ఈ పరిటాల ఆనందం వ్యక్తం చేశారు అసోసియేషన్ నాయకత్వం చేపడుతున్న విహారయాత్ర ఉత్సాహం నింపుతాయని అభిప్రాయపడ్డారు విహారయాత్రలో ముత్యాల అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎలక్షన్ జరగదు సత్రం తనదే నని అగ్రహించిన అధ్యక్షులు కూనపులి శ్రీకాంత్ శర్మ

**ప్రజలకు చేరువ**

వెలుగొండ బ్రాహ్మణ సత్రం సేవా సంఘ ఎన్నికలు జరపాలని సంఘ అధ్యక్షులు కూనపులి శ్రీకాంత్ శర్మతో కమిటీ కోరడమైనది. సత్రం తనదేనని ఎలాంటి ఎన్నికలు జరగడానికి వీలులేదని కోపం తో తెలి యజేసాడని తర్లుపాడు మండలం మేకలవారిపల్లి గ్రామానికి చెందిన మధు వరుసు మాధవరావు ప్రకటన ద్వారా మీడియాకు సోమవారం తెలియజేసారు. వెలుగొండ తిరునాళ్లలో భాగంగా రధోత్సవం రోజు లక్ష్మీ వెంకటేశ్వర అన్నసత్ర సంఘ సమావేశం జరిగింది. అందులో భాగంగా మధువరుసు మాధవరావు మాట్లాడు తూ 4సం. నుండి కార్యదర్శి కనిగిరి పట్టణానికి చెందిన చక్కిళం మురళీకృష్ణ అన్నదానం కు లక్షల సొమ్ము వసూలు చేసి సంబంధిత జమా ఖర్చులు లెక్కలు చెప్పడంలో విఫలం అయ్యారన్నారు. బ్రాహ్మణ సంఘ కమిటీ మేరకు ఎలక్షన్ జరపాలని సభ్యులు అందరూ కోరడమైనది. అందుకు బదులుగా శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ సత్రం విషయానికి వస్తే కేవలం నామ మాత్రానికే లక్ష్మీ వెంకటేశ్వర బ్రాహ్మణ అన్నసత్రం అని నా తండ్రి గారైన కూనపులి శాంతమూర్తి సత్రమని సభలో ఆగ్ర హించడం జరిగింది. లక్ష్మీ వెంకటేశ్వర బ్రాహ్మణ సత్రం పేరుతో రసీదులు తయారు చేయించి సంబంధిత కార్యదర్శి మురళీకృష్ణ బ్రాహ్మణుల నుండి డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు న్యాయం అన్నారు. కూనపులి శాంతమూర్తి సత్రానికి ఈ నాలుగు సంవత్సరాలు నుండి 30లక్షలు ఎందుకు ఇస్తారని మాధవరావు ప్రస్తావన చేసారు. శాంతమూర్తి సత్రం అన్నారు కాబట్టి బ్రాహ్మణ సోదరులనుండి తీసుకున్న డబ్బులు రిటన్ చేయాలి అని మాధవరావు సభలో తెలిపారు. ఎలక్షన్ జరిపితే ఓడిపోతారని పరాభ వం జరుగుతుందని ఈ విదంగా మాట్లాడడం సరిఅయిన పద్ధతి కాదని మాధవరావు అన్నారు. శ్రీ లక్ష్మీ బ్రాహ్మణ అన్నసత్ర సంఘం బ్రాహ్మణ సమాఖ్యకు రిజిస్టర్ అయినందున వెంటనే ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఇందుకు భిన్నంగా వ్యవహరించిన వారిపై లీగల్గా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని మధు వరుసు మాధవరావు మీడియా తో తెలిపారు.



# ప్రజా సౌకర్యాలే లక్ష్యం





**- గిద్దలూరులో ని నల్లబండ బజార్ 1.01 కోట్ల సి.సి రోడ్లకు శ్రీకారం చుట్టిన శాసనసభ్యులు ముత్తుముల**

**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

గిద్దలూరు పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 1 కోటి 1 లక్షల వ్యయంతో నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పట్టణ లోని, నల్లబండ బజార్, 17వ వార్డులలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నూతన సి.సి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో మరియు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గిద్దలూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక మహిళలు తమ అభిప్రాయాన్ని తెలుపుతూ ఎన్నో సంవత్సరాల నుంచి సరి అయిన రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాము అని నేడు మీరు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రోడ్లు మంజూరు చేసినందుకు మీకు ఎప్పుడూ రుణపడి ఉంటాం అని కృతజ్ఞతలు తెలిపారు.

# అమరజీవి జయంతి వేడుకలో ఘనమైన నివాళులు అర్పించిన శాసనసభ్యులు ముత్తుముల





**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

గిద్దలూరు పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పోరాట స్ఫూర్తి, తెలుగు ప్రజల హక్కుల కోసం చేసిన త్యాగం గురించి శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్రం రావాలనే మహత్తర సంకల్పంతో పొట్టి శ్రీరాములు గారు అహింసా మార్గంలో పోరాడారు. తన ప్రాణాలను సైతం త్యాగం చేసి తెలుగు జాతికి గౌరవం తీసుకువచ్చారు. ఆయన చేపట్టిన నిరాహార దీక్ష, ఆయనలో ఉన్న ధైర్యం, సంకల్పబలం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే అంశాలు. ఆయన త్యాగం ఫలితంగా తెలుగు ప్రజల ఆకాంక్ష నెరవేరి ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది. తర్వాత అది అభివృద్ధి చెందుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా రూపుదిద్దుకుంది. ఇది ఒక వ్యక్తి త్యాగం ఎంత గొప్ప మార్పును తీసుకురాగలదో చూపించిన చారిత్రక ఉదాహరణ. పొట్టి శ్రీరాములు గారి జీవితాన్ని చూస్తే మనకు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది --- స్వార్థం లేకుండా ప్రజల కోసం పనిచేస్తే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవచ్చు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు ప్రజల గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరానికి ఆదర్శం. నేటి యువత కూడా ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం పనిచేయాలి. మన తెలుగు జాతి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత మన అందరిదీ. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి మనం వినమ్ర నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలనుముందుకు తీసుకెళ్లాలని మనమందరం సంకల్పిద్దాం అని ప్రజలకు వివరించారు ఇంతటి పోరాట స్ఫూర్తని కారణంగా రాష్ట్రశ్రీ ఏర్పాటు కారణంగా నేడు ఆ అమరజీవి కి రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో " 56 " అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసినారు.అనంతరం తెలుగు జాతి గౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి పోరాట స్ఫూర్తి గురించి వివరించి ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో మండల, పట్టణ, నాయకులు, అధికారులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు

# అమరజీవి త్యాగం చిరస్మరణీయం

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి నివాళులు**




**కందుకూరు : ప్రజలకి చేరువ**

కందుకూరు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం జరిగిన ఆంధ్ర రాష్ట్ర సాధకులు స్వాతంత్ర సమరయోధులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా స్థానిక పామూరు రోడ్ లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో ఘనంగా జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అమరజీవి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం సాగించిన పోరాట స్ఫూర్తి ఇప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు. ఆశయ సాధన కోసం ఆయన చూపిన పోరాట పటిమ స్ఫూర్తి యువతరానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం సామాజిక న్యాయ సాధకుడు జగనన్న స్ఫూర్తితో రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి లో ముందుకు తీసుకుపోవటానికి తిరిగి జగనన్న రాజ్యం సాధించుకొనుటకు నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వాణిజ్య విభాగం నియోజకవర్గం అధ్యక్షులు కందగడ్డల వెంకటేశ్వర్లు, వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షులు నాగసూరి శ్రీనివాసులు,జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా మనోహర్, రాష్ట్ర ఇంటలెక్చువల్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు బద్దిపూడి జయరావు, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, కానాల శివప్రసాద్, దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం, ట్రేడ్ యూనియన్ నాయకుడు షేక్ మస్తాన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొత్తగొర్ల వసంతలక్ష్మి, నియోజకవర్గ అంగన్వాడి అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, మహిళా నాయకురాలు తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఘన విజయం సాధించిన

**- గిద్దలూరు సంజీవిని స్వచ్ఛంద సేవ సంస్థ విద్యార్థులు**




**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 15వ తేదీ షాద్ నగర్ పట్టణంలో జాతీయ స్థాయి కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీలలో గిద్దలూరు పి.ర్ కాలనీ సంజీవిని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సేవ సంస్థ ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్నటువంటి విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. షాద్ నగర్ పట్నంలో ఠాగూర్ విద్యానికేతన్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కరాటే కుంగ్ ఫూ విద్యార్థులు 750 మంది బాల బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినిమా హీరో రమాకాంత్ న్యూ పవర్ కుంగ్ ఫూ తెలంగాణ డైరెక్టర్ ఎస్.బాలరాజు ముదిరాజ్, చరణ్ సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ కిన్నెర రవి మరియు ముక్య అతిధులు అందరు పాల్గొన్నారు. గిద్దలూరు సంజీవిని సేవా సంస్థ విద్యార్థులు కటాస్ ఫైట్ విభాగాలలో పోటీపడి ఆరు గోల్డ్ మెడల్స్ మరియు రెండు సిల్వర్ మెడల్స్ సాధించి ఘనవిజయం అందుకున్నారు. ఈ విజయం వెనుక అసలైన కథ మరింత ఆదర్శప్రాయమైనది. గిద్దలూరు పట్టణంలో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఓబులాపురం రాజశేఖర్ తన జీవిత కష్టాలను పక్కనపెట్టి నిరుపేద విద్యార్థులను చేరదీసి ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో సంజీవిని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించడం జరిగినది తాను చదువుకోలేకపోయినా పదిమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నారు సంజీవిని ఆశ్రమంలో నిరుపేద కుటుంబాలకు చెందిన తల్లి లేక, తండ్రి లేక, తల్లిదండ్రులు లేకపోయిన విద్యార్థులను చేరదీసి అమ్మ, నాన్న, అన్న, అన్ని తానై ఉచిత విద్య మరియు వసతి ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాల నుండి నిత్యం ఇలాంటి వారందరికి ఉచితంగా సేవలు అందిస్తున్నారు. నిస్వార్థం నిండిన , సహాయం చేయాలనే గొప్ప మనస్సు ఉన్న , సంపాదించే సంపద కాదు ఇలాంటి వారిని ఆదుకుని , కాపాడి చిన్న పెద్ద వారి అందరి దీవెనలు కోసం పూరడుతున్న ఓబులాపురం రాజశేఖర్ బూత రాజు శ్రీనివాస్ కరాటి మాస్టర్ మాట్లాడుతూ సంజీవిని ఆశ్రమం నుండి విద్యార్థులకు అన్ని వసతులు తో కూడినటువంటి ఆశ్రమం నాకు మంచి అవకాశం కల్పించారు విద్యార్థులకు ఉచితముగా కరాటే శిక్షణ ఇస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పుడు రెండవసారి మన ఆశ్రమం విద్యార్థులు ఘనవిజయం సాధించారు రాబోయే రోజుల్లో మరెన్నో విజయాలు అందించాలని కరాటే మాస్టర్ బూతరాజు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఉమా, సుశీల , పి ఆర్ కాలనీ ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, అంబవరం విజయకుమార్ సాఫ్ట్ వేర్ మరియు గుండ్ల నాగార్జున గౌడ్ ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి దాతకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

# పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం




**పొన్నలూరు : ప్రజలకి చేరువ**

స్థానిక పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికత అనే అంశంపై మండల స్థాయి అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ సంస్థ ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ టీమ్స్ వేదికగా ఈ వర్చువల్ శిక్షణ కొనసాగింది.ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (వీణా), డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు (గ్రణాం) మరియు టెక్నికల్ అసిస్టెంట్లు చురుగ్గా పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను గ్రామ స్థాయిలో ఏ విధంగా అమలు చేయాలి, స్థానిక వనరులను ఉపయోగించుకుంటూ పేదరిక నిర్మూలన, మెరుగైన ఆరోగ్యం, విద్య, మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో గ్రామ పంచాయతీలు పోషించాల్సిన పాత్రపై రాష్ట్ర స్థాయి నిపుణులు సమగ్రంగా వివరించారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రణాళికల రూపకల్పన, అమలులో సాంకేతికతను జోడించడం ద్వారా పారదర్శకమైన పాలనను అందించవచ్చని శిక్షణలో పేర్కొన్నారు. మండల అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి అధికారి ఈ లక్ష్యాలను అర్థం చేసుకుని, సమన్వయంతో పనిచేయడం ద్వారా పొన్నలూరు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలని ఈ సందర్భంగా అధికారులు ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని సిబ్బంది తెలిపారు.

# బాల్య వివాహ రహిత పోస్టర్స్ ఆవిష్కరణ

**- అంగన్వాడి సూపర్వైజర్స్ ఎస్. కె షకీలా బేగం, యు. ప్రభావతి**

**కందుకూరు : ప్రజలకి చేరువ**



మహిళా దినోత్సవం 20 రోజుల క్యాలెండర్ సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ లోని పి జి ఆర్ ఎస్ కు హాజరైన మండల్ లెవెల్ ఆఫీసర్స్ తోటి బాల్య వివాహ రహిత పోస్టర్స్ ను వారి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించటం జరిగినది. ఈకార్యక్రమంలోసూపర్వైజర్స్ యు ప్రభావతి ఎస్.కె షకీలా బేగం హాజరై వారితో ఆవిష్కరించడం జరిగినది.